క్లుప్తంగా

నేత్రాలు దానం


అంజయ్య (ఫైల్)

కమాన్‌పూర్: మండలంలోని జూలపల్లికి చెందిన సింగరేణి సంస్థ ఆర్జీ–2లో ఎస్అండ్‌పీసీ ఉద్యోగిగా పనిచేస్తున్న కొంకటి అంజయ్య (49) మృతిచెందాడు. బుధవారం తెల్లవారుజామున అంజయ్య అస్వస్థత గురయ్యాడు. గోదావరిఖని సింగరేణి ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు సూచించారు. నేత్రాలను దానం చేయాలని ఆర్జీ–2 కమ్యూనికేషన్ సెల్ కోర్డినేటర్ దేవారెడ్డి మృతడి కుటుంబాన్ని కోరారు. వారి అంగీకరిండచంతో ఆయన నేత్రాలను ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంకు టెక్నీషియన్ సతీశ్ సేకరించారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబ సభ్యుల,ను అభినందించారు. అంజయ్య మృతిపై కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం చేయించినట్లు ఎస్సై పేర్కొన్నారు.

కోరం లేక సమావేశం వాయిదా

మంథని: మంథని మున్సిపాల్టీలో బుధవారం నిర్వహించాల్సిన సాధారణ సమావేశం వాయిదా పడింది. అవిశ్వాస తీర్మానం అనంతరం మొదటిసారి నూతన చైర్ పర్సన్ పెండ్రి రమ అధ్యక్షతన సమావేశం జరగాల్సి ఉండగా మెజార్టీ కౌన్సిలర్లు సమావేశానికి హాజరు కాకపోవడంతో కోరం లేక వాయిదా వేసినట్లు సమాచారం.

డీఎంకు వినతి


వినతి పత్రం అందిస్తున్న కిషన్, నాయకులు

మంథని: మంథని నుంచి మహారాష్ట్రలోని చంద్రపూర్‌కు బస్సును పునరుద్ధరించాలని కాంగ్రెస్ పార్టీ బీసీసెల్ ప్రధాన కార్యదర్శి గోటికార్ కిషన్ డిపో మేనేజర్‌ను కలిసి వినతిపత్రం అందించారు. గతంలో నడిచిన బస్సు రద్దు కావడంతో ప్రయాణికులు అసౌకర్యానికి గురవుతున్నారన్నారు. తిరిగి బస్సును నడిపించాలని కోరారు.ఎపర్సవేని మోహన్, ఆజీంఖాన్, ఇందారపు సదయ్య, బాపు, ఓడెలు, పర్వతాలు తదితరులున్నారు.

ఆలయాల్లో చోరీలకు పాల్పడినవారిని పట్టుకోవాలి

జూలపల్లి: మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లోని ఆలయాల్లో దొంగతనాలకు పాల్పడిన వారిని పట్టుకొని కఠినంగా శిక్షించాలని బీజేపీ నాయకులు ఎస్ఐ శ్రీధర్‌కు వినతిపత్రం అందజేశారు. దొంగలను గుర్తించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదని పార్టీ మండల అధ్యక్షుడు కొప్పుల మహేశ్ అన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

మంథని: మండల పరిధిలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి మంత్రి శ్రీధర్‌బాబు సహకారంతో కృషి చేస్తానని ఎంపీపీ కొండ శంకర్ తెలిపారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో పలువురు సభ్యులు లెవనెత్తిన సమస్యలపై స్పందించారు. ఎస్సారెస్పీ కెనాల్ మరమ్మతులు, విద్యార్థులు సౌకర్యార్థం ఆర్టీసీ బస్సు సౌకర్యంపై పలువురు సభ్యులు మాట్లాడారు. ఎన్నికల కోడ్ తర్వాత జరిగిన మొదటి సమావేశం కావడంతో సాదాసీదాగానే ముగిసింది. డీఎల్‌పీవో శంకరయ్య, సంబంధితశాఖల అధికారులు పాల్గొన్నారు.

కమాన్‌పూర్ పాఠశాల హెచ్‌ఎంగా విజయ్‌కుమార్


హెచ్‌ఎంను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

కమాన్‌పూర్: స్థానిక ప్రభుత్వ జెడ్పీ పాఠశాల, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడిగా ఇల్లందుల విజయ్‌కుమార్ బుధవారం విధుల్లో చేరారు. జిల్లా కేంద్రంలోని డీఈవో కార్యాలయంలో సమగ్ర శిక్ష సెక్టోరల్ అధికారిగా పని చేస్తున్న విజయ్‌కుమార్‌ను కమాన్‌పూర్‌కు బదిలీచేయగా ఆయన విధుల్లో చేరారు. పాఠశాల ఉపాధ్యాయులు సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అల్లనేరేడు కిలో రూ.200

సుల్తానాబాద్: పట్టణంలోని మార్కెట్‌లోకి బుధవారం అల్లనేరేడు పండ్లు వచ్చాయి. కిలో రూ.200 అనడంతో పళ్లను ఇష్టపడేవారు ఆశ్చర్యానికి లోనయ్యారు.

టీడీపీ నాయకుల సంబరాలు

గోదావరిఖని: ఏపీ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా స్థానిక టీఎన్‌టీయూసీ కార్యాలయంలో టీడీపీ నాయకులు బుధవారం సంబరాలు నిర్వహించారు.

బిల్లులు చెల్లించండి

మంథని: ఉపాధిహామీ బిల్లులు చెల్లించకపోవడంతో కూలీలు ఇబ్బందులకు గురవుతున్నారని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేశ్ అన్నారు. బుధవారం నాగారం చెరువులో కూలీలతో సమావేశమయ్యారు.

తొలిరోజే పుస్తకాలు, యూనిఫామ్స్

- ప్రారంభమైన పాఠశాలలు

పెద్దపల్లిరూరల్/సుల్తానాబాద్/జూలపల్లి/ఓదెల/ఎలిగేడు/ధర్మారం/కాల్వశ్రీరాంపూర్/గోదావరిఖనిటౌన్: జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు బుధవారం పునఃప్రారంభమయ్యాయి. ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు, అధికారులు, ప్రజాప్రతినిధులు దుస్తులు, పుస్తకాలు అందజేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో సకల సౌకర్యాలతో పాటు అర్హులైన ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్యను అందుతుందని, విద్యార్థులను సర్కారు బడుల్లోనే చేర్పించాలని కోరారు. మొదటి రోజు కావడంతో విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో పాఠశాలకు హాజరు కాలేదు. పాఠశాలల పరిసరాలను శుభ్రం చేశారు. కొన్ని పాఠశాలల్లో విద్యార్థులకు ఆటలాడించగా మరికొన్ని పాఠశాలలో అక్షరాభ్యాసం చేయించారు.

పుస్తకాలు పంపిణీ

పాలకుర్తి: కన్నాల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు. డీఎంఅండ్‌హెచ్‌వో ప్రమోద్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.

మంథని: ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని జెడ్పీ సీఈవో నరేందర్ అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని కన్నాల జెడ్పీ ఉన్నత పాఠశాలలో చేపట్టిన పనులను ఆయన ప్రారంభించారు. ఎంపీపీ కొండ శంకర్, డీఎల్‌పీఓ శంకరయ్య, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, ఎంపీడీఓ పూర్ణచందర్, డీపీఎం సునంద, మండల విద్యాధికారి దాసరి లక్ష్మీ, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ సభ్యుడు గుడిసె గట్టయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

జూలపల్లి: తొలిరోజు ఉపాధ్యాయులు, విద్యార్థులతో పాటు, మండల ప్రత్యేకాధికారి రంగారెడ్డి, స్కూళ్లకు హాజర్యారు. విద్యార్థులకు పుస్తకాలు, స్కూల్ యూనిఫాంలను ఆందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సరస్వతీ, లచ్చయ్య, అనంతరెడ్డి, తదితరులు ఉన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీ సీఈవో నరేందర్

సుల్తానాబాద్: పట్టణంలోని ప్రభుత్వ ప్రాథమిక ,ప్రాథమికోన్నత పాఠశాలలు ప్రారంభమయ్యాయి. తొలిరోజు పాఠశాలలకు 20 శాతం మంది విద్యార్థులు హాజరైనట్లు అధికారులు తెలిపారు

ఎలిగేడు: తొలిరోజు విద్యార్థులు పాఠశాలలకు తక్కువ సంఖ్యలో హాజరయ్యారు. ఎలిగేడు జెడ్పీహెచ్ఎస్‌లో ఎంపీపీ తానిపర్తి స్రవంతి, ఎంపీడీవో బాస్కర్‌రావు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్‌లను అందజేశారు.

ధర్మారం: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులతో పాటు కేజీబీవీ, మోడల్ స్కూల్, రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థులకు యూనిఫాంలతో పాటుగా పాఠ్య పుస్తకాలను మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రవీణ్‌కుమార్, మండల విద్యాధికారి ఛాయాదేవిలు అందించారు.

కాల్వశ్రీరాంపూర్: వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో 21 శాతం విద్యార్థులు హాజరయ్యారు. మండలంలో 1644 విద్యార్థులకు గాను 344 మంది హాజరైనట్లు ఎంఈవో సురేందర్ కుమార్ తెలిపారు.

ఓదెల: విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలను ఎంఈవో సీఆర్‌పీ ఓంకార్ పంపిణీ చేశారు.

విద్యార్థులకు నోట్‌బుక్స్

యైటింక్లయిన్‌కాలనీ: న్యూమారేడుపాక ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు హెచ్ఎం టి.స్వర్ణ నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు.

నాణ్యమైన విద్యనందిస్తున్నాం

పెద్దపల్లిరూరల్: మైనార్టీ రెసిడెన్షియల్ స్కూలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్నామని జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి మహమ్మద్ మెహరాజ్ అన్నారు. బుధవారం పాఠశాలను సందర్శించి విద్యార్థులు, పేరెంట్స్‌తో మాట్లాడి విద్యార్థులను రెసిడెన్షియల్ స్కూల్‌లో చేర్పించాలన్నారు.


పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఉపాధ్యాయులు

మధ్యాహ్న భోజనం తనిఖీ

రామగిరి: ఉప్పర్లకేసారం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని మండల ప్రత్యేకాధికారి శ్రీనివాస్ తనిఖీ చేశారు. మెనూ ప్రకారం తప్పనిసరిగా విద్యార్థులకు అందించాలని, పౌష్టికాహారంతోపాటు వంట రుచికరంగా ఉండాలని సూచించారు. అనంతరం గత సంవత్సరం 10 జీపీఏ సాధించిన కస్తూరిబా పాఠశాలను సందర్శించి వసతులను తెలుసుకోని స్పెషల్ ఆఫీసర్ మంజు శ్రీని అభినందించారు. ఎంపీడీవో శైలజారాణి, పంచాయతీ కార్యదర్శి ఉన్నారు.

రత్నాపూర్‌లో..

రత్నాపూర్ ప్రభుత్వ పాఠశాలలో బడిబాట కార్యక్రమంలో ఎంపీపీ ఆరెల్లి దేవక్క పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తుందని, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్యా బోధన నిర్వహిస్తుందని కావున గ్రామస్థులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రదానోపాద్యాయులు వేగోలపు సదానందం గౌడ్, గ్రామ ప్రత్యేకాదికారి సమ్మిరెడ్డి, పంచాయితీ కార్యదర్శి పెండ్లి రమ్య, బోగె లింగయ్య, మార్కొండ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న అధికారులు

పాఠశాల తనిఖీ

ముత్తారం: మచ్చుపేట ప్రాథమిక పాఠశాలను మండల ప్రత్యేకాధికారి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి తనిఖీ చేశారు. విద్యార్థుల సంఖ్య, హాజరును పరిశీలించారు. ఎంపీడీవో లలిత, ఎంపీవో వేణుమాధవ్, పాఠశాల హెచ్ఎం రజిత, పంచాయతీ కార్యదర్శి సంధ్య ఉన్నారు.

ప్రైవేట్ స్కూళ్లలో ఫీజులు నియంత్రించాలి

పెద్దపల్లిరూరల్: జిల్లాలోని ప్రైవేట్ స్కూళ్లలో ఫీజులను నియంత్రించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్ల సందీప్, జిల్లెల ప్రశాంత్ డిమాండ్ చేశారు పెద్దపల్లిలోని జిల్లా కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ప్రైవేట్ విద్యాసంస్థలపై అధికారుల నియంత్రణ కరువైందని ఆరోపించారు. ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు. పాఠ్య, నోటుపుస్తకాలు, యూనిఫాం అమ్ముతూ నిబంధనలను ఉల్లంఘిస్తున్న యజమాన్యాలపై చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలికవసతులు కల్పించి విద్యార్థులకు మెరుగైన బోధన అందించాలన్నారు. నాయకులు సిద్దార్థ, రోషన్, సృజన్ తదితరులున్నారు.

మిషన్ భగీరథ మొబైల్ యాప్ సర్వే

రామగుండం: గ్రామాల్లో మిషన్ భగీరథ పథకంలో భాగంగా ఇంటింటా భగీరథ నీటి సరఫరాపై గ్రామ ప్రజల అభిప్రాయాలను క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ తెలుసుకుంటున్నారు. బుధవారం ఎంపీడీవో ఎంఏ అలీం పలు గ్రామాల్లో పర్యటిస్తూ మిషన్ భగీరథ మొబైల్ యాప్ ద్వారా సేకరిస్తున్న ప్రజా సమస్యల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

పాఠశాలల సందర్శన

ఈనెల 19 వరకు బడిబాట కొనసాగనున్న నేపథ్యంలో బుధవారం అంతర్గాం మండల పరిధిలోని పలు గ్రామాల ప్రభుత్వ పాఠశాలలను ఎంపీడీవో ఎంఏ అలీం సందర్శించారు. పొట్యాల హైస్కూల్‌ను సందర్శించి ప్రస్తుత విద్యాసంవత్సరంలో నూతనంగా వచ్చిన అడ్మిషన్లు, పదోతరగతి విద్యార్థుల నిష్క్రమణ సంఖ్య తదితర వివరాలడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలను అందజేశారు. ఆకెనపల్లి ప్రాథమిక పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ప్రతినిధులను అభినందించారు.


సమస్యలు తెలుసుకుంటున్న ఎంపీడీవో

పాఠశాలలో మౌలిక వసతులు కల్పించండి

రామగిరి: ఆర్జీ–3 పరిధిలోని సింగరేణి కార్మికుల పిల్లలు, ప్రభావిత ప్రాంతాల చిన్నారులు చదువుతున్న వాణి పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని బుధవారం ఆర్జీ–3 జీఎం ఎస్.సుధాకర్ రావుకు సీఐటీయూ నాయకులు వినతిపత్రం అందజేశారు. స్కూల్ బిల్డింగ్ శిథిలావస్థకు చేరడంతో పిల్లలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. తరగతి గదులు సరిగా లేవని, వెంటిలేషన్, వెలుతురు సమస్యలున్నాయన్నారు. పిల్లలకు మరుగుదొడ్డి సౌకర్యం లేక విద్యార్థినులు ఇబ్బందులు పడుతున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నారని, అరకొర వసతులు, అర్హతలేని ఉపాధ్యాయులతో చదువులు బోధిస్తున్న సింగరేణి యాజమాన్యం పట్టించుకోవడం లేదన్నారు. సింగరేణి సీఎస్ఆర్ నిధులతో పాఠశాలను మరమ్మతులు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు దొమ్మటి కొంరయ్య, ప్రభాకర్, అబ్దుల్ పాషా, రమణా రెడ్డి, రవి కుమార్, తిరుపతి, వేణుగోపాల్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.


జీఎంకు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

ఆధ్యాత్మికం

పెద్దమ్మతల్లి బోనాలు

ఓదెల: నాంసానిపల్లెలో బుధవారం జరిగిన పెద్దమ్మతల్లి బోనాల ఉత్సవంలో ఎమ్మెల్యే విజయరమణారావు పాల్గొన్నారు. ప్రత్యేకపూజలు చేశారు.

కాపులపల్లిలో..

పెద్దపల్లిరూరల్: కాపులపల్లిలో బీరన్న పట్నాలల్లో ఎమ్మెల్యే విజయరమణారావు పాల్గొని పూజలు నిర్వహించారు. దాసరి ఉష హాజరయ్యారు.

జలాభిషేకం

సుల్తానాబాద్: శివాలయంలో వ్యాపారులు కాశీ నుంచి తీసుకువచ్చిన జలంతో బుధవారం శివుడికి జలాభిషేకం చేశారు.

జూలపల్లి: పెద్దాపూర్‌లో రజక సంఘం ఆధ్వర్యంలో మడేలేశ్వరస్వామి పట్నాలు, బోనాలు కన్నుల పండువగా నిర్వహించారు. ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

వైభవంగా ఎల్లమ్మతల్లి పట్నాలు

ఎలిగేడు: గౌడసంఘం ఆధ్వర్యంలో శ్రీరేణుకా ఎల్లమ్మతల్లి పట్నాలను శ్రీరేణుక వైభవంగా నిర్వహించారు. బుధవారంతో ఉత్సవాలు ముగిశాయి.

ఆలయంలో ప్రత్యేక పూజలు

రామగిరి: మడేలేశ్వర స్వామి – సీతాలదేవి ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోట్ల తిరుపతి యాదవ్ తెలిపారు. బేగంపేట రజక సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన మడేలేశ్వరస్వామి సీతాలదేవి ఆలయ వార్షికోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అలయ కమిటీ అధ్వర్యంలో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రోడ్డ బాపన్న, నాయకులు బండారి సదానందం, శ్రీనివాస్, నరేశ్, బాబురావు ఉన్నారు.

వెంటనే పదోన్నతులు కల్పించాలి

- ఐఎన్‌టీయూసీ నేత కొత్త సత్యనారాయణరెడ్డి

గోదావరిఖని: ఎన్నికల కోడ్‌తో నిలిచిన పదోన్నతులను వెంటనే అమలులోకి తేవాలని ఐఎన్‌టీయూసీ ఆర్జీ–2 డివిజన్ ఉపాధ్యక్షుడు కొత్త సత్యనారాయణరెడ్డి కోరారు. బుధవారం ఆర్జీ–2 జీఎం ఎల్‌వీ సూర్యనారాయణను కలిసి వినతిపత్రం అందజేశారు. నాయకులు ఎండీ అక్రం, ఐరెడ్డి సంపత్ రెడ్డి, భీముని సత్యనారాయణ, కృష్ణ, చిలుముల అవినాష్, అరే రమేశ్, ఐటిక్యాల బాలయ్య, సంపత్, నూనె జగదీశ్, కంది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

రామగిరి: మండలంలోని కల్వచర్ల జెడ్పీ ఉన్నత పాఠశాలలో 2007–2008 విద్యాసంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం బుధవారం సెంటనరీకాలనీ కమ్యూనిటీ జరిగింది. అప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యార్థులు ఒకకొకరు యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాజీ సర్పంచ్ గంట పద్మ, మాజీ జెడ్పీటీసీ గంట వెంకటరమణా రెడి, ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేశ్వర్‌రావు, రవీందర్ రెడ్డి, సత్యవతి, లక్ష్మణ్, రమేష్, కుమార్ పూర్వ విద్యార్థులు పింగిలి శ్రావణ్, బూస అజయ్, మెట్టు సతీశ్, అనవేన రమేశ్, పూరెళ్ల అనిల్ గౌడ్, వీరవేని శ్రీనివాస్, కట్కూరి రాజు, కోట్టె శామిలి, గడ్డం మనీషా, బొమ్మనవేని స్వప్న తదితరులు పాల్గొన్నారు.


సమావేశమైన పూర్వ విద్యార్థులు

భూ ఆక్రమణదారులపై చర్యలు తీసుకోండి

మంథని: కూచిరాజ్‌పల్లిలో సర్వే నం.165లో నిరుపేదలకు ఇచ్చిన భూమిని ఆక్రమించుకున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షుడు మంథని సత్యం,టౌన్ అధ్యక్షుడు నాగెల్లి జానీలు బుధవారం తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించారన్నారు. గ్రామస్థులు నాగెల్లి మహేశ్కు సమ్మయ్య, దూడపాక భూమయ్య ఉన్నారు.

వేతనాల పెంపునకు ఉద్యమించండి

యైటింక్లయిన్‌కాలనీ: సింగరేణి సంస్థలో పని చేస్తున్న దాదాపు 30వేల మంది కాంట్రాక్ట్ కార్మికులు వారి వేతనాలు పెంపు కోసం కలిసికట్టుగా ఉద్యమించాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు ఉల్లి మొగిలి పిలుపునిచ్చారు. బుధవారం ఆర్జీ–2 ఏరియా కృషి భవన్లో నిర్వహించిన కాంట్రాక్ట్ డ్రైవర్లతో సమావేశంలో పాల్గొని మాట్లాడారు.

సంక్షిప్త వార్తలు

గర్రెపల్లి పశువుల సంతకు వేలం


వేలం పాట నిర్వహిస్తున్న అధికారులు

సుల్తానాబాద్‌రూరల్: సుల్తానాబాద్ మండలం గర్రెపల్లిలోని పశువుల సంతకు బుధవారం గ్రామపంచాయతీ సమావేశ మందిరంలో ఎంపీఓ ఫయాజ్‌అలీ ఆధ్వర్యంలో బహిరంగా వేలం పాట నిర్వహించారు. 2024–25 సంవత్సరానికి రూ.4.45 లక్షలకు దీకొండ శ్రీనివాస్, కూరగాయల సంతకు రూ.36 వేలకు పడాల రంగస్వామి కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ దివ్యదర్శన్, పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్, కారోబార్ వెంకన్న, తదితరులున్నారు.

జమ్మూ ఘటనపై కఠినంగా వ్యవహరించాలి


ఏవోకు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

పెద్దపల్లిరూరల్: జమ్మూకశ్మీర్‌లో యాత్రికుల బస్సుపై ఉగ్రమూకల దాడి ఘటనపై కఠినంగా వ్యవహరించాలని విశ్వ హిందూ పరిషత్ నగర అధ్యక్షుడు బత్తుల విజయ్‌కుమార్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ ఏవో ద్వారా రాష్ట్రపతికి వినతిపత్రాన్ని పంపించారు. ప్రధానిగా నరేంద్రమోడీ ప్రమాణస్వీకారం చేస్తున్న సందర్భంలోనే దాడికి పాల్పడ్డారని, కేంద్ర ప్రభుత్వం ఉగ్రమూకలను సమూలంగా నిర్మూలించాలని అభ్యర్థించారు. జిల్లా సహయకార్యదర్శి నాగుల మల్యాల సత్యం, నాయకులు జంజిపెల్లి దిలీప్, బొమ్మకంటి రవి, సంపత్, కుమార్, శ్రీనివాస్, శ్రీకాంత్ తదితరులున్నారు.

వానరాలకు అంత్యక్రియలు


సుల్తానాబాద్: మున్సిపల్ పరిధిలోని శాస్త్రినగర్, సుగ్గంపల్లి వార్డుల్లో రెండు వానరాలు ప్రమాదవశాత్తు మృతిచెందాయి. కాలనీవాసులు మున్సిపల్ కార్మికులకు సమాచారం అందజేశారు. ట్రాక్టర్‌లో శ్మశాన వాటికకు తరలించి అంత్యక్రియలు చేశారు.

సింగరేణి అధికారికి ఆత్మీయ సన్మానం


ఏలీషాను సన్మానిస్తున్న ఆర్జీ–3, ఏపీఏ జీఎంలు

రామగిరి: ఆర్జీ–3లో ఏరియా ఇంజినీర్‌గా విధులు నిర్వహిస్తూ పదోన్నతి పొంది కార్పొరేట్ స్టోర్ జీఎంగా బదిలీపై వెళ్తున్న పి.ఏలీషాను బుధవారం ఆర్జీ–3 జీఎం ఎస్.సుధాకర్ రావు, ఏపీఏ జీఎం కె.వేంకటేశ్వర్లు ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ స్టోర్స్ జీఎంగా పదోన్నతి పొందగా శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఏరియా ఇంజినీర్ సీతారామం, ప్రాజెక్టు అధికారులు ఎస్.రాధాకృష్ణ, కె.రాజేందర్, ఎస్.రమేశ్, ఫైనాన్స్ ఏజీఎం పీ.శ్రీనివాసులు, ఎస్‌వోటూ జీఎంలు జి.రఘుపతి, బి.సత్యనారాయణ, ఏరియా సేఫ్టీ అధికారి సీ.హెచ్.వెంకటరమణ, ఐఈడీ, ఫారెస్ట్ డీజీఎంలు చంద్రశేఖర్, కర్ణ, పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి, పర్యావరణ అధికారి పి.రాజారెడ్డి, ఏరియా సెక్యూరిటి అధికారి ఈ.లక్ష్మీనారాయణ, పర్చేజ్ అధికారి ఈ.నాగేశ్వర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ


మజ్జిగ పంపిణీ చేస్తున్న రాజస్థానీ మహిళలు

పెద్దపల్లిరూరల్: పట్టణంలోని జెండా కూడలిలో బుధవారం రాజస్థానీ మహిళా మండలి ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేశారు. అధ్యక్షురాలు స్నేహలత మాలానీ ఆధ్వర్యంలో మహేశ్ నవమి సందర్భంగా కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సభ్యులు మనీషాసోని, సోను శారద, మెగాబండారి, హేమలతలోయ, వినీతజైన్, శాంతాబంగ్, అనితగౌతం, శోభామాలానీ ఏఎస్సై తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భగీరథ సర్వే పగడ్బందీగా చేయాలి

జూలపల్లి: గ్రామాల్లో చేపట్టిన మిషన్ భగీరథ సర్వేను పగడ్బందీగా నిర్వహించాలని మండల ప్రత్యేకాధికారి రంగారెడ్డి సూచించారు. మండల కేంద్రంలో అభివృద్ధి పనులు, నూతనంగా పైపులైను నిర్మాణం, పాఠశాలల్లో విద్యార్థుల హాజరు, కొత్తగా చేరిన పిల్లల వివరాలు తెలుసుకున్నారు. వర్షాకాలంలో గ్రామాల్లో వ్యాధులు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఈ సువిశాల, ఏపీవో సదానందం, పంచాయతీ కార్యదర్శి లచ్చయ్య ఉన్నారు.

రద్దీకి అనుగుణంగా కొత్త బస్సులు నడపాలి

గోదావరిఖనిటౌన్: ప్రయాణికుల రద్దీకనుగుణంగా ఆర్టీసీ కొత్త బస్సులను ఏర్పాటు చేయాలని ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.లక్ష్మి బుధవారం డిపో ముందు ధర్నా చేసి డిపో మేనేజర్ ఎం.నాగభూషణంకు వినతి పత్రాన్ని అందజేశారు. స్వరూప, సునీత, పి.లక్ష్మీ, కె.రజిత, పద్మ తదితరులు పాల్గొన్నారు.

కార్యవర్గం ఎన్నిక

గోదావరిఖనిటౌన్: అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు కొంకటి లక్ష్మీనారాయణ, ప్రధాన సలహాదారు కన్నూరి సతీష్‌కుమార్, జిల్లా అధ్యక్షుడు కేవీస్ నందు సమక్షంలో రామగుండం మండల ప్రైవేట్ టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అనుబంధ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కన్నూరి లక్ష్మణ్‌రావు, జనరల్ సెక్రటరీగా నారాయణరావు, ఉపాధ్యక్షులుగా ముత్యంరావు, సుచరిత, కోశాధికారిగా సంతోషి, జాయింట్ సెక్రటరీగా చంద్రశేఖర్, వెంకటేశ్, సభ్యులుగా రమ, రమేశ్, సత్యం, సమీనా, యాస్మిన్, నగేష్ ఎన్నికయ్యారు.

అధికారులతో సమీక్ష

రామగుండం: ప్రస్తుత వర్షాకాలంలో గ్రామాల్లో ప్లాంటేషన్ ప్రణాళిక, వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాలు, పారిశుధ్య నిర్వహణ, క్లోరినేషన్ తదితర అంశాలపై ప్రణాళిక సిద్ధం చేయాలని ఎంపీడీవో అలీం ఆదేశించారు. బుధవారం ఇటీవల పంచాయతీరాజ్ మంత్రి సీతక్క నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పేర్కొన్న అంశాలపై సమీక్షించారు.

దేవాదాయ శాఖ భూముల సర్వే

రామగుండం: అంతర్గాం మండలం రాయదండి శ్రీచిలుకల రామేశ్వరాలయానికి చెందిన భూములు అన్యాక్రాంతమవుతున్నాయి. బుధవారం సదరు భూములను ప్రభుత్వ సర్వేయర్ల ఆధ్వర్యంలో సర్వే చేయించారు. అనంతరం సర్వే నం. 129లో ప్రభుత్వ భూమి 24 గుంటలు, సర్వే నం.20లో దేవాదాయ శాఖకు చెందిన ఆలయ భూములు 1.15 ఎకరాలు(55 గుంటలు) గుర్తించి హద్దులు ఏర్పాటు చేశారు.

పుట్టిన రోజున శరీరదానానికి అంగీకారం

కోల్‌సిటీ: శారదానగర్‌కు చెందిన పి.రాజేశ్వరాచారి బుధవారం తన పుట్టిన రోజు సందర్భంగా వైద్య విద్యార్థుల పరిశోధన కోసం మరణానంతరం తన దేహాన్ని సిమ్స్‌కు దానం చేస్తానని ప్రకటించారు.

బకాయిలు చెల్లించాలి

గోదావరిఖని: సింగరేణి సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్, బొగ్గు బకాయిలు చెల్లించాలని బీఎంఎస్ అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య డిమాండ్ బుధవారం చేశారు.

ఎన్టీపీసీ కాంట్రాక్టర్‌పై కత్తితో దాడి

ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం కార్పొరేషన్ 39వ డివిజన్ ప్రగతినగర్‌లో ఎన్టీపీసీ కాంట్రాక్టర్ మేకల మల్లేశ్‌పై మేకల కుమారస్వామి కత్తితో దాడి చేశాడు. బాధితుడి వివరాల ప్రకారం.. కుమారస్వామి మల్లేశ్ సోదరుడు, రియల్ ఎస్టేట్ వ్యాపారి మేకల లింగయ్య హత్య కేసులో ప్రధాన నిందితుడు. బుధవారం సాయంత్రం మల్లేశ్ గోదావరిఖని నుంచి వస్తుండగా ప్రగతినగర్ వద్ద కుమారస్వామి కనిపించాడు. ఇద్దరి మధ్య గొడవ జరిగింది. మళ్లీ ఎవరిని చంపాలని చూస్తున్నావు.. తన ఇంటి చుట్టూ ఎందుకు తిరుగుతున్నావని మల్లేశ్ ప్రశ్నించాడు. దీంతో కుమారస్వామి అతనిపై కత్తితో దాడి చేయగా స్వల్పంగా గాయపడ్డాడు. మల్లేశ్ తన వాహనంలో ఉన్న రాడ్డుతో బెదిరించడంతో కుమారస్వామి పారిపోయాడు. అనంతరం ఇద్దరూ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో ఇద్దరిపైనా కేసు నమోదు చేసుకొన్నట్లు ఎస్సై ఉదయ్‌కిరణ్ తెలిపారు.

కన్నాలకు చెందిన యువకుడిపై..

పాలకుర్తి: కన్నాలకు చెందిన ఆరిఫ్‌పాషాపై జీడీనగర్‌కు చెందిన ఒల్లెపు రమేశ్, సూర సంతోష్ దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో అతనికి గాయాలయ్యాయి. బాధితుడి వివరాల ప్రకారం.. ఆరిఫ్‌పాషా కన్నాల టోల్‌ప్లాజా సమీపంలో చాయ్ హోటల్ నిర్వహిస్తున్నాడు. కేశోరాం ఎన్నికలకు సంబంధించి పర్మినెంట్ యూనియన్ అధ్యక్షుడు బయ్యపు మనోహర్‌రెడ్డికి అనుకూలంగా సోషల్ మీడియాలో పోస్టు పెట్టాడు. దీంతో రమేశ్, సంతోష్ బుధవారం అతని హోటల్ వద్దకు వెళ్లారు. తమ అన్న సూర సమ్మయ్యకు వ్యతిరేకంగా ఎందుకు పోస్టులు పెడుతున్నావంటూ అసభ్య పదజాలంతో దూషించి, రోకలి బండతో దాడి చేశారు. స్థానిక లారీ అసోసియేషన్ సభ్యులు రావడంతో నిందితులు పారిపోయారని, లేదంటే తనను చంపేవారని బాధితుడు తెలిపాడు. ఆరిఫ్‌పాషా ఫిర్యాదు మేరకు నిందితులపై కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై స్వామి పేర్కొన్నారు. కాగా, డీసీసీ కార్యదర్శి సూర సమ్మయ్యనే తన సోదరుడిపై దాడి చేయించాడని కాంగ్రెస్ మైనార్టీ జిల్లా నాయకురాలు గౌసియా ఆరోపించారు.

20న నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ

జూలపల్లి: నులిపురుగుల నివారణ దినోత్సవానియన పురస్కరించుకొని ఈనెల 20న మాత్రలు పంపిణీ చేస్తామని వైద్యాధికారి సంపత్‌రెడ్డి తెలిపారు.